విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు,ఆదివారం 06,ఆగస్టు 2023

9న శ్రామిక గర్జన ఆందోళనను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-డోన్ : ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసిన నరేంద్ర మోడీనే అసలైన దేశద్రోహి అని సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, ఏఐటీయూసీ జిల్లా కార్య నిర్వాహక అధ్యక్షులు లక్ష్మీనారాయణలు అన్నారు. శనివారం స్థానిక నక్కి రామన్న భవన్ లో మోడీ హటావో - దేశ్ కి బచావో ,సేవ్ పబ్లిక్ సెక్టార్ - సేవ్ డెమోక్రసీ ,నినాదంతో కార్మిక సదస్సును భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సురేంద్ర అధ్యక్షతన నిర్వహించారు. ఈ సదస్సుకు వారు ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో అమరులైన త్యాగజీవులు అందించిన సంక్షేమ ఫలాలకు నేటి బిజెపి ప్రభుత్వం మంగళం పాడుతుందని వారు అన్నారు. మాట మాట్లాడితే దేశ ప్రధాని నరేంద్ర మోడీ భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేస్తూనే భారతదేశంలో ఉన్న మహిళలపై అత్యాచారాలు చేసి హత్యలు చేస్తున్న అండగా నిలబడడం చూస్తుంటే వారికి దేశం మీద దేశ ప్రజల మీద ఏమాత్రం దేశభక్తి ఉందో అందరికీ తెలుస్తుందన్నారు. మణిపూర్ ఘటనపై దేశంలో ఉన్న రాజకీయ పార్టీలు అన్ని గొంతెత్తి నినదిస్తున్న నరేంద్ర మోడీకి చీమైనా కుట్టడం లేదన్నారు. అందుకే 1942 ఆగస్టు 9న జరిగిన క్విట్ ఇండియా స్ఫూర్తితో ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా శ్రామిక గర్జన ఆందోళనను చేపట్టడం జరిగిందన్నారు. 75 సంవత్సరాలుగా ఎంతో ఆర్థిక పరిపుష్టిని అందిస్తూ వేలకోట్ల రూపాయలను ఆర్జిస్తున్నటువంటి ప్రభుత్వ రంగ పరిశ్రమలు సంస్థలు అయినా రైల్వే, కోల్, ఆయిల్, గ్యాస్ ఇన్సూరెన్స్ ,విద్యుత్, ఎయిర్ ఇండియా, అటామిక్ ఎనర్జీ, రక్షణ రంగ పరిశ్రమలు ఇస్రో, బ్యాంకులను కార్పోరేట్ శక్తులకు నరేంద్ర మోడీ దోచిపెడుతూ ప్రభుత్వ రంగాలను నిర్వీర్యం చేస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఏకైక ప్రభుత్వ రంగ సంస్థగా ఉన్న స్టీల్ ప్లాంట్ ను కూడా అమ్మకానికి పెట్టడం చాలా దూరదృష్టకరమన్నారు .ఎన్నికల ముందు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేస్తామని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి ఊసు ఎత్తడం లేదన్నారు. అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టాన్ని ఏర్పాటు చేయాలన్నారు .4 లేబర్ కోడ్ లను రద్దుచేసి కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలను తక్షణమే తగ్గించి ప్రజలపై ఉన్న భారాన్ని తగ్గించాలన్నారు. అందుకే ఆగస్టు 9న విజయవాడలో జరుగు శ్రామిక గర్జన ఆందోళనను కార్మికులు ఐక్యమై పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు డిమాండ్ చేశారు .ఈ సదస్సులో ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి అబ్బాస్, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుగుణమ్మ, నియోజకవర్గ అధ్యక్షులు ఎస్తేరు, ఏఐటీయూసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి గఫూర్ , హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు వలి, అయ్యన్న, మునిసిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు హరి, రవి, చంద్ర ,చిన్న వ్యాపారస్తుల సంఘం నాయకులు రవి, తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలి

విశాలాంధ్ర - నంద్యాల : ఫ్రూట్ మార్కెట్లో జరిగిన అగ్ని ప్రమాద బాధితులకు ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని సిపిఐ, ఎఐటియుసి నాయకులు డిమాండ్ చేశారు. నంద్యాల ఫ్రూట్ మార్కెట్లో అగ్ని ప్రమాదం జరిగి నష్టపోయిన వ్యాపారస్తులకు నష్టపరిహారమిచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబాఫక్రుద్దీన్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి సుంకయ్య, సిపిఐ పట్టణ కార్యదర్శి ప్రసాద్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి సోమన్న ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సుబ్బరాయుడు, ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి బాలకృష్ణ, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు, నాయకులు ఖలీల్ భాష, మాభాషలు పేర్కొన్నారు. ఫ్రూట్ మార్కెట్లో జరిగిన భారీ అగ్ని ప్రమాదాన్ని సిపిఐ, ఏఐటియుసి ప్రతినిధి బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల పట్టణ నడిబొడ్డున ఉన్న ఫ్రూట్ మార్కెట్లో జరిగిన అగ్ని ప్రమాదంలో దాదాపు కోటి రూపాయలు నష్టం జరగడం బాధాకరమన్నారు. పట్టణంలోని ఫ్రూట్ మార్కెట్లో వేల, లక్షల రూపాయలు రూము బాడిగలు పన్ను రూపంలో వసూలు చేసిన మున్సిపల్ అధికారులు భద్రత, పరిశుభ్రత కల్పించడంలో ఎందుకు నిర్లక్ష్యం చేశారని ప్రశ్నించారు. వెంటనే ప్రభుత్వ అధికారులు, ఎమ్మెల్యే చొరవ తీసుకొని మార్కెట్ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టి నష్టపోయిన వ్యాపారస్తులకు నష్టపరిహారం వచ్చే విధంగా వారిని ఆదుకావాలని, మైనార్టీ కార్పొరేషన్ ద్వారా వారికి రుణాలిచ్చి ఆదుకోవాలని కోరారు.

నిరసన ర్యాలీ విజయవంతం చేయండి

విశాలాంధ్ర- బనగానపల్లి: మణిపూర్ రాష్ట్రంలో మహిళల పైన హరిజనుల పైన బిజెపి కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ఘటనల పైన సోమవారం ఉదయం 10 సమయం అవుకు మెట్ట అంబేద్కర్ విగ్రహం దగ్గర నుండి పెట్రోల్ బంక్ సెంటర్ వరకు ర్యాలీ ప్రదర్శన కు వివిధ మండలాల నుండి ప్రజలు, గిరిజన,హరిజన సంఘాల నాయకులు పాల్గొనివిజయవంతం చేయాలని జిల్లా గిరిజన సమాఖ్య అధ్యక్షుడు కాలింగిరి రాముడు,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పెద్ద మునయ్య వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శిల్పి సుబ్బరాయుడు, మండల సిపిఐ సమితి సభ్యుడు ఖాదర్ బాషా పిలుపునిచ్చారు.

కెసి కెనాల్ కి సాగునీరు అందించాలి

విశాలాంధ్ర -జూపాడుబంగ్లా : నందికొట్కూరు నియోజకవర్గ

రైతులు అత్యధిక శాతం కేసి కెనాల్ పరివాహక ప్రాంతంలో వేల హెక్టర్ లో వరి పంటలు సాగు చేస్తారని ,జూన్ మాసంలో రావాల్సిన సాగునీరు ఆగస్టు అవుతున్న రాకపోవడం వల్ల రైతుల పొలాలు బీడులుగా మారుతున్నాయని, వరి పంట సాగు చేసే పొలాల్లో అరతడి పంటలు పండవని రైతులు నష్టపోకుండా తక్షణమే కేసి కెనాల్ కు నీరు అందించి రైతులను ఆదుకోవాలని లేనిపక్షంలో కేసి కెనాల్ కార్యాలయా ముట్టడి తప్పదని సిపిఐ జిల్లా నాయకులు ఎం రమేష్ బాబు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శనివారం మండలంలోని భాస్కరాపురం గ్రామ కేసీ కెనాల్ లో రైతులతో కలిసి ఆందోళన చేశారు. ఈ విషయంపై కేసి కెనాల్ అధికారులు మౌనం విడాలని తక్షణమే సాగునీరు అందించేందుకు ఏర్పాట్లు చేయాలని లేని పక్షంలో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున కేసి కెనాల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు నరసింహ, రైతులు స్వామన్నా, ఈశ్వర్, దేవ భూషణం,రాజు తదితరులు పాల్గొన్నారు.

ర్యాగింగ్ పై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్: ర్యాగింగ్ వలన విద్యార్థులు

నష్టపోతున్నారని, ప్రభుత్వం వారు ర్యాగింగ్ నిషేధిత చట్టాన్ని తీసుకొని వచ్చారని ఆత్మకూరు సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వరరావు అన్నారు.శనివారం పట్టణంలోని థెరిసా జూనియర్ కళాశాల నందు ర్యాగింగ్ పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. న్యాయవాదులు మాణిక్యరావు, సుదర్శన్, థెరిసా కాలేజీ ప్రిన్సిపాల్ హరికృష్ణ, కరస్పాండెంట్ ప్రనితులు పాల్గొన్నారు.

బాల్యవివాహాలను అరికట్టాలి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ప్రపంచంలో సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి

చెందుతున్నప్పటికీ బాల్య వివాహాలు ఇంకా జరుగుతున్నాయని వాటిని అరికట్టేందుకు అన్ని శాఖల సిబ్బంది సమన్వయంతో పనిచేసి బాల్య వివాహాలను వంద శాతం పూర్తిగా అరికట్టాలని సిడిపిఓ తేజేశ్వరి అన్నారు. శనివారం పట్టణంలోని ఎంపిడివో కార్యాలయ సమావేశ భవనంలో వివాహాల నిరోధక చట్టం మరియు భేటీ బచావో, భేటీ పడావో కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆమె మాట్లాడుతూ బాల్యవివాహాల వల్ల అనేక అనర్థాలుసంభవిస్తున్నాయన్నారు. బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. గ్రామీణ స్థాయిలో వీఆర్వో, మహిళా పోలీస్ సెక్రటరీ, వాలంటీర్లు, మండల స్థాయిలో తహసిల్దార్, మండల అభివృద్ధి అధికారి, మండల విద్యాధికారి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కలిసి ప్రజలకు బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడానికి అందరము కలిసి కృషి చేయాలన్నారు. బాలికల సంక్షేమానికి అందుబాటులో ఉన్న పథకాలు, చిన్న వయసులో బాల్య వివాహం వల్ల కలిగే నష్టాల గురించి ప్రజలకు తెలియజేసి వారిలో చైతన్యం కలిగించాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శోభా వివేకవతి, మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ మరియు సూపర్వైజర్లు, అన్ని శాఖల సిబ్బంది ఉన్నారు.

జగనన్నకు మీ ఆశీస్సులు కావాలి

విశాలాంధ్ర - మిడుతూరు : ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మీ ఆశీస్సులు దీవెనలు కావాలని నందికొట్కూరు శాసనసభ సభ్యుడు ఆర్థర్ కోరారు. శనివారం మండల కేంద్రమైన మిడుతూరులో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గడపగడప లో ఎమ్మెల్యే ప్రతి కుటుంబాన్ని ఆప్యాయంగా పలకరిస్తూ జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలను చదివి వినిపిస్తూ మళ్లీ మీ ఆశీస్సులు సీఎం జగన్ కు చల్లని దీవెనలు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి.నాగ శేషాచల రెడ్డి, తహశీల్దార్ ప్రకాష్ బాబు, మండల వ్యవసాయ అధికారి పీరు నాయక్,సూపర్వైజర్ వేమారెడ్డి రేణుక, వైసీపీ నాయకులు సీతారాముడు, కాలా.రమేష్, బోయ వెంకటస్వామి, సల్కొటి. గోవర్ధన్ రెడ్డి, వీరా రెడ్డి, ఇనాయతుల్లా,పుల్లయ్య, వెంకటన్న, పానుగంటి. శ్రీనివాసులు, జాన్,శేఖర్ రెడ్డి, మహేష్, సుధాకర్ రెడ్డి, పాల్గొన్నారు.

కూరగాయల మార్కెట్ అవరణలో అగ్ని ప్రమాదం

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల జిల్లా, నంద్యాల కూరగాయల మార్కెట్ అవరణలో నిర్వహించే ఫ్రూట్ హెూల్ సేల్ మార్కెట్ లో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ప్రమాదంలో టన్నుల కొద్ది ఆపిల్, దానిమ్మ పండ్ల పెట్టెలు కాలిపోయాయి. హెూల్ సెల్ వ్యాపారులు ఈ గోదాముల్లో నిల్వ చేసి హెూల్ సేల్ గా ఫ్రూట్స్ విక్రయిస్తారు. అకస్మాత్తుగా అగ్ని ప్రమాదం జరగడంతో పరిసర ప్రాంత ప్రజలు భయాందోళనలకు గురయారు. గోడౌన్ సమీపంలో నిలిచి ఉన్న రెండు కార్లు, ఆటో అగ్నికి ఆహుతయ్యాయి. ఘటన ప్రాంతాన్ని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ భాష, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా, అధికారులు పరిశీలించారు. అలాగే టిడిపి యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి సందర్శించి, సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి మాట్లాడుతూ పండ్ల మార్కెట్ లో వ్యాపారులకు భారీగా ఆస్తి నష్టం జరిగిందని, ప్రభుత్వ అధికారులు, స్థానిక ఎమ్మెల్యే వారిని ఆదుకోవాలన్నారు. టిడిపి తరపున తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అలాగే టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ అగ్ని ప్రమాద సంఘటన స్థలాన్ని సందర్శించారు.

శివానందరెడ్డికి పాలేరు అయితే పాలేరు పని చేసుకో

విశాలాంధ్ర - నందికొట్కూరు : నందికొట్కూరు టిడిపి నేత మాండ్ర శివానందరెడ్డికి పాలేరు అని ఒప్పుకున్న టీడీపీ నాయకులు జయసూర్య నీవు పాలేరువు, పాలేరు పనులు చేసుకోకుండా దళిత ద్రోహి మీ నేత మాండ్ర పై మా దళిత నాయకులు విమర్శలు చేస్తే దళితుడి వై ఉండి వారి పై నివ్వు పనికిమాలిన ఆరోపణ చేసి నేడు నీపై ఆరోపణలు చేయించుకోవడం సిగ్గుగా లేదా అని కె.వి రమణ అనుచరులు రాజేష్, సురేష్, శివన్నలు అన్నారు .నందికొట్కూరు లో విలేకరుల సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి నాయకులు జై సూర్య మరల నీవు ప్రేస్మీట్ పెట్టి నేను రెడ్డి కి పాలేరు నని చెప్పుకుంటున్నావు. ఇలాంటి మాటలతో ప్రజల ముందు ఎం మొహం పెట్టుకొని బయటకు వస్తావని, మాండ్ర శివానందరెడ్డి ఇంటి వద్ద నే పాలేరు పనులు చేసుకో అంతే గాని ఉత్తముడైనా మాజీ సర్పంచ్ వైవి రమణ పై అసత్య ఆరోపణలు చిల్లర వెధవలతో చేయిస్తే సహించం అంటూ రమణ అనుచరులు హెచ్చరించారు. టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ వైవి రమణ పై చేసిన ఆరోపణలను ఖండిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో రాజేష్ మాట్లాడుతూ మాజీ సర్పంచ్ వైవి రమణ తన సర్పంచ్ పదవి కాలంలో గ్రామ అభివృద్ధి కోసం, దళిత ప్రజల సంక్షేమం కోసం పాటుపడిన ఉత్తముడు అన్నారు. మీరు చేసినా కబ్జా ఆరోపణలు అవాస్తవాలు అని తెలిసినా కూడా ఆయనపై ఆరోపణలు చేయడం, అది టిడిపి నేతలు ప్రెస్ మీట్ పెట్టడం చాలా సిగ్గుచేటు అన్నారు. మాజీ ఎమ్మెల్యే లబ్బి ఒక దళితుడని, ఆయన అనుచరుడు వైవి రమణ దళితుడన్న విషయాన్ని విస్మరించిన మీరు శివానందరెడ్డి పాలేరు అని ఒప్పుకోవడం అదే మీ స్థాయి మీ స్థాయి గ్రహించి ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు.మీ నాయకుల బాగోతాలెంటో రెండు ఉమ్మడి రాష్ట్ర ప్రజలకు తెలుసు అన్నారు. రెడ్డి పాలేరు దళిత టీడీపీ నేత అయినా జయసూర్య వైసీపీ నాయకులు మాజీ సర్పంచ్ వైవి రమణ పై చిల్లర వ్యక్తులతో ఆరోపణలు చేయిస్తే సహించేది లేదని హెచ్చరించారు. జయసూర్య చిల్లర వ్యవహారాలు మానుకోవాలనీ , నీ ప్రక్కన ఉన్న వారి బ్రతుకులు ఏమిటో గ్రామ ప్రజలకు తెలుసునని వైవి రమణ అనుచరులు హెచ్చరించారు. రాజకీయాలు చేయాలని వస్తే పాలేరుగా కాకుండా మా నాయకుల వలే వస్తే నీ రాజకీయ అభివృద్ధికి ఎవరు అడ్డు రారని గమనించుకొవలన్నారు. కార్యక్రమంలో లబ్బి అభిమానులు , కాటేపోగు నాగ సురేష్, పగడం సుధాకర్, భాస్కాపురం సంజన,మాజీ సర్పంచ్ వైవి రమణ అనుచరులు పాల్గొన్నారు.

శ్రామిక గర్జన జయప్రదం చేయండి

విశాలాంధ్ర - నంద్యాల : దేశంలో నరేంద్ర మోడీ అవలంబిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశ రక్షణ ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకై క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో క్విట్ మోడీ, సేవ్ ఇండియా పేరుతో ఈ దేశం నుంచి నరేంద్ర మోడీని తరిమి కొట్టాలని కోరుతూ ఆగస్టు 9న విజయవాడ నగరంలో పెద్ద ఎత్తున కార్మికమహాగర్జన నిర్వహిస్తున్నామని, గర్జనలో కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి. సుంకయ్య పిలుపునిచ్చారు. శనివారం నంద్యాల ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో ఏఐటీయూసీ కార్మిక సంఘాల సదస్సు పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐటియుసి నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకయ్య పాల్గొని మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ 9 సంవత్సరాల పరిపాలనలో కార్మికులకు, ప్రజలకు అనేక ఇబ్బందులు తప్ప ఒరిగిందేమీ లేదన్నారు. కార్మికులు అనేక పోరాటాల ఫలితంగా సాధించిన చట్టాలను నేడు కార్పొరేట్లకు తొత్తులుగా మారుస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను వారికి దారదత్తం చేస్తూ ఈ దేశ ఆర్థిక సంపదను వారికి దోచి పెడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో పట్టుకొమ్మగా ఉన్న విశాఖ ఉక్కును పరిరక్షించుకోవాలన్నారు. స్కిం కార్మికులకు కనీస వేతనం 26,000 చెల్లించాలని, దేశ వ్యాప్తంగా నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర సంస్థలలో 13 లక్షల ఖాళీ పోస్టులను నిరుద్యోగులతో భర్తీ చేయాలని, ఉపాది హామీ పథకాన్ని 200 రోజులకు పెంచి, రోజుకు 600 చెల్లించాలని, రైతుల పంటలకు గిట్టుబాటు ధర కల్పించి చట్టం చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. అలాగే ఈనెల 7న మోటార్ సైకిల్ ర్యాలీ, 8న ప్రధాన కూడలిలో మానవహారం ప్రతి నియోజకవర్గ, మండల కేంద్రంలో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ డి శివ బాలకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు ప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సుబ్బరాయుడు, రైతు సంఘం జిల్లా కోకన్వీనర్ సోమన్న ,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రతాప్, మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకురాలు సుశీలమ్మ, ఆటో యూనియన్ నాయకులు లక్ష్మీనారాయణ గౌడ్ ,కార్మికులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - నందికొట్కూరు : ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 7వ తేదీన

నంద్యాల జిల్లా కలెక్టర్ ఆఫీస్ ధర్నా కార్యక్రమం జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రఘురాంమూర్తి పిలుపునిచ్చారు. శనివారంస్థానిక పట్టణంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో ముఖ్య కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమాన పనికి సమాన వేతనం కార్మికులకు ఇవ్వడం లేదని ఆరోపించారు.రాష్ట్రవ్యాప్తంగా ఆశావర్కర్లు గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం పంపిణీ చేస్తూ మానవ సేవకు ప్రతిరూపమన్నారు.ఆశ వర్కర్లపై రాజకీయ వేధింపుల వల్ల అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వారన్నారు.ప్రభుత్వం నాణ్యతలేని సెల్ ఫోన్లు ఇచ్చారని ఆశా వర్కర్లకు ప్రభుత్వ ఉద్యోగులు మాదిరిగానే సెలవులు మంజూరు చేయాలని అదేవిధంగా మెడికల్ సెలవులు ఇవ్వాలన్నారు. అదేవిధంగాఆశా వర్కర్లకు పనిభారం వల్ల అనారోగ్యం పాలవుతున్నారని కావున ప్రభుత్వం వారికి పని భారం తగ్గించి,ఆశా వర్కర్లకు ప్రభుత్వ పథకాలు వర్తింపచేయాలన్నారు.ఆశ వర్కర్లకు వేతనం సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం 26 వేల రూపాయలు ఇచ్చి ఈఎస్ఐ,పిఎఫ్ తో పాటు ఐదు లక్షల రూపాయల రిటైర్మెంట్ బెనిఫిట్స్ వర్తింపచేయాలన్నారు. ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా ఈనెల ఏడవ తేదీన జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు శంకర్ నాయుడు, షేక్షావలి, రాముడు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగి ఆత్మహత్య

విశాలాంధ్ర - బనగానపల్లి:బనగానపల్లెలోని ప్రవేట్ హెచ డిఎఫ్సి బ్యాంకులో పనిచేసే పోతురు శ్రీనివాసులు అనే ఉద్యోగి పెండేకంటి నగర్ లో తను ఉంటున్న ఇంటిలో కుటుంబ సభ్యులు లేని సమయంలో ఉరి వేసుకుని చనిపోయినట్లు ఎస్సై రామిరెడ్డి తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారిస్తున్నట్లు తెలిపారు.

బెల్లం ఊట ధ్వంసం

విశాలాంధ్ర - డోన్ రూరల్: సెబ్ అధి కారుల దాడుల్లో బెల్లం ఊట ధ్వంసంచేసినట్లు సెబ్ ఇన్స్పెక్టర్ భీమ లింగప్ప తెలిపారు.అడిషనల్ ఎస్ పీ వెంకట రాముడు ఆదేశాల మేరకు ప్యాపిలి మండలము సీతమ్మ తాండా సమీపంలోని కొండగుట్టల వద్ద దాడులు నిర్వహించి నాటు సారాయికి ఉపయోగించే బెల్లపు ఊట 1500 లీటర్లు ధ్వంసం చేయడం జరి గిందని ఈ నేరానికి పాల్పడ్డ నిందితులను గుర్తించి కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.నిందితులు ముడావత్ రాజు నాయక్, ముడావత్ రాంభూపాల్ నాయక్, ఇరువురు సీతమ్మ తాండా,ప్యాపిలి మండలానికి చెందినవారన్నారు. ఈదాడులలో బాల నరసింహ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్స్ రమణ, జయుడు, కానిస్టేబుల్స్ మల్లికార్జున రావు.జయచంద్రుడు పాల్గొన్నారు

వైద్య విద్యతో వ్యాపారం తగదు

విశాలాంధ్ర - నంద్యాల : వైద్య విద్యను వ్యాపార దృక్కోణంతో చూడడం తగదని, ప్రభుత్వ వైద్య కళాశాలల్లో కన్వీనర్ కోటా సీట్ల తగ్గింపును విరమించుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశంగా తీసుకొచ్చిన జీవోలు 107, 108లు తక్షణమే ఉపసంహరించాలని సిపిఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెడికల్ సీట్ల భర్తీ విషయంలో ప్రభుత్వం వ్యాపారానికి తెరలేపిందని, మూడు కేటగిరీలుగా సీట్లను విభజించి, వాటిలో 50% సీట్లను సెల్ఫ్ ఫైనాన్స్, ఎన్ఆర్ కేటగిరీలకు కేటాయించడం వల్ల ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ విద్యార్థులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. కేవలం 25% సీట్లకు మాత్రమే రిజర్వేషన్ అమలు చేయడం సరికాదని, ప్రభుత్వ నిర్ణయంతో వైద్య విద్యార్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో కన్వీనర్ కోటా సీట్ల తగ్గింపు విరమించుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకొచ్చిన జీవోలు 107, 108లను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

న్యాయం చేయకుంటే ఆత్మహత్య శరణ్యం

విశాలాంధ్ర- కొలిమిగుండ్ల:రాంకో మోసంపై తీవ్రంగా నష్టపోయానని ఉన్నత అధికారులు న్యాయం చేయకుంటే ఆత్మహత్య శరణమని కల్వటాల మాజీ సర్పంచ్, దివ్యాంగులు వంకదార రవికుమార్ ఆవేదన వ్యక్తం చేశాడు. శనివారం మండల కేంద్రంలోని దివ్యాంగుల కార్యాలయం నందు ఆయన విలేకరుల సమయంలో రాంకో సిమెంట్ అధికారుల తీరుపై మండిపడుతూ ఆవేదన వ్యక్తం చేశారు. కల్వటాల గ్రామ పరిధిలోని సర్వేనెంబర్ 317లో 2.66 ఎకరాల పొలాన్ని రాంకో యజమాన్యం పెద్ద మనుషుల సమక్షంలో కొనుగోలు చేసిందని, ఉద్యోగంతో పాటు పరిశ్రమలో పనులు ఇస్తామని చెప్పారన్నారు. రాంకో అధికారుల మాటలు విని ఎస్టిమేషన్ లేని మొక్కలు నాటి సంరక్షించేవర్క్ ఆర్డర్ సం కాలానికి ఇచ్చారని దీనివలన రు 83.35 లక్షలు నష్టపోయానని తెలిపారు. ఇతర భూముల విషయంలో కూడా రాంకో అధికారులు ఇబ్బందికి గురి చేస్తున్నారన్నారు. నష్టపోయిన విషయంలో పలుమార్లు రాంకో కార్యాలయానికి వెళితే తననువారు గెంటివేశారన్నారు. దివ్యాంగుడైన తన పట్ల పరిశ్రమ యజమాన్యం దయ, జాలి లేకుండా వ్యవహరిస్తుందన్నారు. రాంకో అధికారులపై కోర్టు లో కేసు వేయగా డోన్ డి.ఎస్.పి విచారణ చేశారన్నారు. రాంకో అధికారులు అయిన రెడ్డి నాగరాజు, బి.శోభన్ బాబు,ఫరుక్, జి ఎస్ రవికుమార్, శివకుమార్, దోడియం ఓబన్న, వెంకటరామరాజు,రామస్వామి, రాజబాబు, బలిజ ప్రతాప్ లు తనను మోసం చేశారన్నారు. వీరిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కింద కేసు విచారణ చేయకుండా దివ్యాంగుల చట్టాల కింద విచారణ చేసి పోలీసు అధికారులు తనకు న్యాయం చేయాలన్నారు. బాధిత రైతుగా,దివ్యాంగుడిగా తనకు ఉన్నత అధికారులు న్యాయం చేయాలని లేదంటే ఆత్మహత్య శరణ్యామని ఆవేదన వ్యక్తం చేశారు.

లిటిల్ ఏంజిల్స్ విద్యార్తిని ప్రతిభ

విశాలాంధ్ర - వెలుగోడు : పట్టణంలోని లిటిల్ ఏంజిల్స్ పాఠశాల లో 10 తరగతి లో మండల టాపర్ గా నిలిచిన వేణుగోపాల్ రెడ్డి కుమార్తె స్నేహలతా రెడ్డి ట్రిపుల్ ఐటి లో సీటు సంపాదించి, అత్యున్నత ప్రతిభ సాధించినట్లు కరస్పాండెంట్ ఇమ్మానియేల్ తెలిపారు. ప్రధానోపాధ్యాయులు శ్రీమతి ప్రశాంతి , ఉపాధ్యాయులు ,సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

నిధులు జీతాలకే పెడితే అభివృద్ధి ఎక్కడా..?

విశాలాంధ్ర-చాగలమర్రి : 15వ ఆర్థిక సంఘం నిధులు వచ్చిన వాటిని కేవలం జీతాలకే పంచితే గ్రామాల్లో పారిశుధ్య పరిస్థితి ఏంటి? పాఠశాలకు నష్టపరిహారం నిధులు ఏంచేశారు? ఇవి మండల సర్వసభ్య సమావేశంలో ఎదురైన ప్రశ్నలు. చాగలమర్రి పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రామిశెట్టి వీరభద్రుడు ఆధ్వర్యంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం రసాభాసాగా సాగింది. స్థానిక సమావేశ భవనంలో శనివారం. సర్వసభ్య సమావేశాన్ని ఎంపీడీవో మహబూబ్ దౌలా ప్రారంభించారు. వివిధ శాఖల అధికారులు వారివారి శాఖల పరిధిలో జరుగుతున్న పురోగతిని వివరిస్తుండగా వారికి గ్రామాల సర్పంచిల నుంచి ప్రశ్నల వర్షం కురిసింది. ఎంఈవో విద్యాశాఖ పరంగా మాట్లాడుతుండగా మండలంలోని కలుగొట్లపల్లె . గ్రామ సర్పంచి దస్తగిరిరెడ్డి మాట్లాడుతూ కలుగొట్లపల్లె మజార గ్రామమైన నగళ్లపాడు ప్రాథమిక పాఠశాల స్థలం 10వ జాతీయ రహదారిలో కోల్పోవడంతో దాదాపు రూ. 10 లక్షల నిధులు నష్టపరిహారం వచ్చింది. ఆనిధులు ఏం చేశారు? ఎవరి ఖాతాలో పద్దాయని ప్రశ్నించారు. దీంతో ఎంఈవో, ఎంపీడీవోలు ఇద్దరు ఒకరిపై ఒకరు చెప్పుకునేందుకుకే సరిపోయింది తప్పితే నష్టపరిహారం కచ్చితంగా ఫలానా ఖాతాకు జమైందని జవాబు ఇవ్వలేకపోయారు. ఇతర శాఖల అధికారులు వారి పురోగతి వివరిస్తుండగా డి. వనిపెంట సర్పంచి బాలీశ్వరరెడ్డి మాట్లాడుతూ తమ పంచాయతీకి 15 ఆర్థిక సంఘం నిధులు. రూ.1.66లక్షలు విడుదలయ్యాయని, అయితే అందులో రూ.1.34 లక్షలు గ్రీన్ అంబాసిటర్ల జీతాలు పెట్టమని డీపీవో చెబితే మిగిలిన రూ.22వేలతో ఏం. -అభివృద్ధి చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేక నిధులు లేక, వచ్చిన అరకొర నిధులను ఇలా జీతాలకు పెడితే గ్రామాల్లో పారిశుధ్యం, తాగునీటి వసతులకు నిధులు ఎక్కడి నుంచి తీసుకురావాలని అధికారులను నిలదీశాడు. అనంతరం ఎంపీపీ రామిశెట్టి వీరభద్రుడు మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు అన్ని శాఖల సహకారంతో మండల అభివృద్ధికి కృషి చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో, తహసీల్దారు సుభద్రమ్మ, ఉపాధ్యక్షులు ముల్లారఫి, ఎంఈవో అనురాధ, ఏఈ కొండారెడ్డి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు,ఆదివారం 06,అగస్టు 2023

ఏఐటీయూసీలో చేరిన జీప్ డ్రైవర్స్,వర్కర్స్ యూనియన్ నాయకులు

విశాలాంధ్ర : కోడుమూరు : జీప్ డ్రైవర్స్,వర్కర్స్ యూనియన్ కార్మికులు దాదాపు 80 మంది కార్మికులు ఏఐటీయూసీ యూనియన్ లో చేరారు.. శనివారం పట్టణంలోని స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో మద్దూరు చిన్నరాముడు ఆధ్వర్యంలో జీప్ డ్రైవర్ వర్కర్స్ యూనియన్ నాయకులు,కార్మికులు ఏఐటీయూసీలో చేరారు.తాము నేటి నుంచి ఎఐటియుసి జెండా కింద పనిచేస్తామన్నారు.ఏఐటి యుసి జిల్లా కార్యదర్శి ఎస్ మునెప్ప,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి కృష్ణ,మండల కార్యదర్శి బి రాజు,పట్టణ కార్యదర్శి ఏ రాముడులు జీప్ డ్రైవర్స్ యూనియన్ కార్మికులకు పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్మికుల సమస్యల కోసం పోరాడే యూనియన్ ఉందంటే, అది ఏఐటీయూసి మాత్రమేనని తెలిపారు.ఈ సందర్భంగా జీప్ డ్రైవర్ వర్కర్స్ యూనియన్ కార్మికులను ఏఐటియుసి లో చేర్పించిన మద్దూరు చిన్న రాముడుకు కృతజ్ఞతలు చేశారు.ఈ కార్యక్రమంలో జీప్ డ్రైవర్ వర్కర్స్ యూనియన్ కార్మికులు విష్ణు,గిడ్డయ్య, ధర్మన్న,ప్రవీణ్,శీను,శేఖర్ పాల్గొన్నారు.

సీపీఐ చేస్తున్న పోరాటాలకు విరాళాలు ఇచ్చి సహకరించాలి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : పేదల పక్షాన నిలబడి సీపీఐ చేస్తున్న పోరాటాలకు విరివిగా విరాళాలు అందజేసి సహకారాన్ని అందించాలని సీపీఐ నేతలు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆగస్టు 14వ తేదీ వరకు విరాళాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టింది. శనివారం కర్నూలు నగరంలో జంపాల శివయ్య నగర్, బళ్లారి చౌరస్తా ఏరియాలలో సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ ఎన్ రసూల్ నేతృత్వంలో అన్వర్ బిసన్న రామాంజనేయులు, మోహన్ గౌడ్ పాల్గొన్నారు.సిపిఐ పార్టీ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి నేతృత్వంలోని మాజీ కార్పొరేటర్ గిడ్డమ్మ, నగర కార్యవర్గ సభ్యులు సురేష్, బద్ర కుమార్, యువజన సమైక్య జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, బాబ్జి, రాజశేఖర్, అంజినమ్మలు బంగారుపేట, భాగ్యనగర్ పిషరిష్ కాంపౌండ్,గిఫ్సన్ కాలనీ ఏరియాలలో, ఏఐటియుసి నగర కార్యదర్శి చంద్రశేఖర్ నేతృత్వంలోని రామాంజి, రాము, రేణుకలు గాయత్రి ఎస్టేట్, బిర్లాగడ్డ, ఏరియాలలో విరాళాలు సేకరించారు.సిపిఐ జిల్లా సీనియర్ నాయకులు కే జగన్నాథం నేతృత్వంలోని డి శ్రీనివాసరావు నాగరాజు, రామాంజి, గిడ్డయ్య, చారిలు రిజిస్టర్ ఆఫీస్, గుత్తి పెట్రోల్ బంక్,రామచంద్ర నగర్, ఏరియాలలలో,నగర పార్టీ సహాయ కార్యదర్శి మహేష్ బాబయ్య నేతృత్వంలోని బృందంబుధవార పేట,ఏ క్యాంపు,లక్ష్మీ గార్డెన్ ఏరియాలలో,ఖాజా హుసేని అమీనాభి నేతృత్వంలోని బృందం తాండ్రపాడులో, రామచంద్ర మల్లికార్జున సయ్యద్ నేతృత్వంలోని బృందం క్యాంపు డాక్టర్స్ కాలనీ ఏరియాలలో విరాళాల సేకరించారు.సీపీఐ సీనియర్ నాయకులు కె.జగన్నాథం, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ ఎన్ రసూల్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి,రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వాలు కల్లబొల్లి మాటలు చెప్పి పేదలతో ఓట్లు వేయించుకొని వారి సమస్యలను గాలికి వదిలేశారని మండిపడ్డారు. పేదలపై చెత్త పన్ను, కరెంటు బిల్లు, ఆస్తి పన్ను, గ్యాస్ రేట్లు పెంపు, నిత్యవసర వస్తువుల ధరలు పెరుగుదల, పెట్రోలు డీజిల్ ప్రతిరోజు పెంచుతూ పేదల నడ్డి విరుస్తున్నారని పాలకులపై వారు ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రభుత్వాలపై పోరాటం చేయడానికి పేదలందరూ ఏకం కావాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్పాలంటే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ భవిష్యత్తులో చేపట్టబోయే పోరాటాలకు విరివిగా విరాళాలు ఇచ్చి కమ్యూనిస్టు పార్టీలు చేసే పోరాటాల్లో భాగస్వాములు కావాలని వారు కోరారు.

వైసీపీలో చేరిన మాజీ ఎంపీపీ

విశాలాంధ్ర - హోళగుంద : హోళగుంద మండల మాజీ ఎంపీపీ

హెచ్ రాజగోపాల్ రెడ్డి అతని అనుచరులు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం ఆధ్వర్యంలో వైకాపా పార్టీలు చేరారు. మాజీ ఎంపీపీ కి మంత్రి జయరాం పార్టీ కండువాను కప్పి పార్టీలోకి సాదరంగాఆహ్వానించారు మంత్రి జయరాం మాట్లాడుతూ అనుభవజ్ఞులు గ్రామ పెద్దాయన పార్టీలో చేరడం శుభసూచికమని పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు వైకాపా పార్టీ మాజీ ఎంపీపీకి ఎల్లప్పుడు అండదండంగా ఉంటుందని అన్నారు ఈ సందర్భంగా మాజీ ఎంపీపీహెచ్ రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామానికి రోడ్లు సక్రమంగా లేవని, వెంటనే రోడ్డు మరమ్మతుకు మంత్రి చొరచూపాలని అలాగే గ్రామానికి బస్సు రాత్రి వేళలో రావడంలేదని బస్సు తిరిగేలా చూడాలని బస్సులు రోడ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని వాటిని వెంటనే సరి చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఆలూరు వైకాపా ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి మండల వైకాపా కన్వీనర్ షఫీ ఉల్లా మండల సింగల్ విండో చైర్మన్ మల్లికార్జున ,ఎంపీపీ నూర్జహాన్ తనయుడు ,ఈసా వైకాపా సీనియర్ నాయకులు బి.లక్ష్మీకాంత్ రెడ్డి ,కే.లక్ష్మి కాంత్ రెడ్డి ,మే లిగిరి జయన్న ,నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు టౌన్ : గర్భిణీలకు బాలింతలకు

పోషకాహారంతోనే పూర్తిగా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం వైయస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను ప్రవేశపెట్టిందని, పట్టణ 19వ సచివాలయ పరిధిలోని అంగనవాడి సెంటర్-14 నందు వైయస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను మహిళా సంరక్షణ కార్యదర్శి ఈరమ్మ,మునెప్ప నగర్ అంగనవాడి సెంటర్ టీచర్ శారద ఆధ్వర్యంలో గర్భిణులకు, బాలింతలకు కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 23 వార్డ్ చంద్రమోహన్ రెడ్డి కౌన్సిలర్ కుమారుడు తరుణ్ రెడ్డి, చేతుల మీదుగా కిట్లను పంపిణీ చేశారు అంగనవాడి ఆయా పద్మ, గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు.

ఆర్డీఎస్ కుడి కాలువ నిర్మాణం పూర్తి చేయాలి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : ఆర్డీఎస్ కుడి కాలువ పనులు పూర్తి

చేయాలంటూ శనివారం మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్య వర్గ సభ్యులు భాస్కర్ యాదవ్, మండల కార్యదర్శి వీరేష్, రైతు సంఘం తాలూకా కార్యదర్శి ఆంజనేయ మాట్లాడుతూ రాజోలిబండ డైవర్షన్ స్కీం కు కుడి కాలువ నిర్మాణం పూర్తి చేసి రైతులకు సాగునీరు, తాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఆర్డీఎస్ లో నీరు లేకపోవడంతో ఇసుకమేటలతో కనిపిస్తుందన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమయ్యే నాటికి ఆర్డీఎస్ నిండుకుండలా కళకళలాడేదన్నారు. వర్షాలు లేకపోవడంతో వెలవెలబోతుంద న్నారు. కావున ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే రైతులను, ప్రజలను దృష్టిలో ఉంచుకుని ఆర్డీఎస్ కుడి కాలువ ప్రాజెక్టు పూర్తి చేసి రైతులకు సాగునీరు, తాగునీరు అందించాలన్నారు. అలాగే మంత్రాలయం నుంచి కర్నూలుకు రైల్వేలైను ఏర్పాటు చేయాలని డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ వీరేంద్ర గౌడ్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు జాఫర్ పటేల్, నాయకులు తిక్కన్న, డోలు హనుమంతు, గోపాల్, రామాంజనేయులు, నర్సింహులు, నాగేంద్ర,నాగరాజు పాల్గొన్నారు.

చలో విజయవాడ జయప్రదం చేయండి

విశాలాంధ్ర - వెల్దుర్తి : ఈ నెల 9వ తేదీన విజయవాడలో

మహాధర్న జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జి నాగమద్దయ్య ఏఐటీయూసీ మండల అధ్యక్షులు బి మాధవ్ స్వామి అన్నారు శనివారం ఏటీసీ కార్యాలయంలో సమావేశం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పరిశ్రమలు బి ఎస్ ఎన్ ఎల్.ఎల్ ఐ సి బొగ్గు రైల్వే మొదలగునవి ప్రైవేటీకరణ చేయడం వలన భారతదేశంలో ప్రభుత్వ ఫ్యాక్టరీ మూతపడడం నిరుద్యోగ పెరిగిపోవడం యువతని రోడ్డుపాలు చేయడం నిత్యావసరలు పెరగడం డీజిల్ పెట్రోల్ గ్యాస్ కూరగాయలు సామానునికి జీవించడం పెనుబారంగా మారాయి కాబట్టి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని మహా ధర్నా ముఖ్య ఉద్దేశం కాబట్టి.అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏఐటియుసి మండల అధ్యక్షుడు బి మాధవ స్వామి కోరడమైనది.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కర్నూలు జిల్లా ఆటో వర్కర్ యూనియన్ ఉపాధ్యక్షుడు యేసయ్య. ఏఐటియుసి సీనియర్ నాయకులు హరి ప్రసాద్ దేవరాజు చిన్న వ్యాపారస్తుల మండల కార్యదర్శి అనిల్. సుధాకర్ మొదలగు నాయకులు పాల్గొన్నారు.

ఉల్చాల తుమ్మల వాగు బ్రిడ్జి పరిశీలన

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల : కోడుమూరు నియోజక వర్గములోని కర్నూల్ రూరల్ మండల పరిధిలోని ఉల్చల గ్రామ తుమ్మల వాగు బ్రిడ్జి శుక్రవారం రాత్రి కూలటంతో హుటాహుటిన టీడీపీ బృందం తో కోడుమూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ఆకెపోగు ప్రభాకర్ వెళ్లి పరిశీలించడం జరిగింది.బ్రిడ్జిని పరిశీలించిన అనంతరం అక్కడ ఉన్న గ్రామ ప్రజలను కలసి బ్రిడ్జి కూలిపోవటానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఈ మధ్యకాలంలో వైకాపా పార్టీ నాయకులు ఇసుక అక్రమ రవాణా చేయటమే కాక పరిమితికి మించి ఎక్కువగా ఇసుక అక్రమ రవాణా చేయటం వలన బ్రిడ్జి కూలడానికి ప్రధాన కారణమైందన్నారు. సంబంధిత అధికారులు ఈ బ్రిడ్జిని పరిశీలించి వీలైనంత త్వరగా ఉల్చాల గ్రామ తుమ్మల వాగు బ్రిడ్జిని నిర్మించాలని అటు ప్రభుత్వాన్ని ఇటు అధికారులను కోరారు. బ్రిడ్జి నిర్మాణం త్వరగా చేపట్టాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున నియోజకవర్గ ప్రజలను

సమీకరించి కర్నూలు కలెక్టరేట్ ఆఫీస్ ముందు పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని మరియు స్పందనలో ఆర్ అండ్ బి అధికారులకు వినతిపత్రం ఇస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నూలు మండల అధ్యక్షుడు శివ శంకర్ నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర, పార్లమెంట్ మైనారిటీ ప్రధాన కార్యదర్శి షేక్షావలి, యూనిట్ ఇన్చార్జి బషీర్ అహ్మద్ , ఐటీడిపి నాగేశ్వరరావు ,నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనం విడుదల చేయాలి

విశాలాంధ్ర - ఏమ్మిగనూరు : గ్రామాల్లో పారిశుధ్య పెరగడంతో గ్రామీణ ప్రజలు అనారోగ్య పాలవుతున్నారు, కాబట్టి తక్షణమే జగనన్న స్వచ్ఛ సంకల్పం పేరుతో గ్రామ సర్పంచ్ గ్రామ కార్యదర్శి సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వం గ్రీన్ అంబాసిడర్లు (పారిశుద్ధ కార్మికుల) తొమ్మిది నెలల నుంచి వేతనాలు రాక అర్ధాకిలతో అలమటిస్తున్నారని తక్షణమే ప్రభుత్వం స్పందించి వీరికి వేతనాలు విడుదల చేసి, గ్రామాలలో పారిశుద్ధ్యాన్ని తొలగించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని కోరుతూ ఏఐటీయుసీ ఆధ్వర్యంలో శనివారం నాడు స్థానిక మండల అభివృద్ధి కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఏఐటీయుసీ గౌరవ అధ్యక్షుడు బి.బజారి, తాలుక అధ్యక్ష కార్యదర్శులు వీరేష్ తిమ్మ గురుడు,తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో గ్రీన్ అంబాసిడర్లు కార్మికులకు 9నెలల పెండింగ్ వేతనాలు ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో గ్రీన్ అంబాసిడర్లు గ్రామాల్లో పనిచేయడం మానేయడం జరుగుతుందనీ,దానివల్ల గ్రామంలో పారిశుధ్యం పెరిగి ప్రజలు ఆరోగ్యానికి గురివుతున్నారని తెలిపారు.తడి చెత్త పొడి వ్యర్థాల సేకరణ నిర్వహణ బాధ్యతలు గ్రీన్ అంబాసిడర్ల ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం నియమించడం జరిగిందని,ఒక పారిశుద్ధ కార్మికులకు నెలకు 6000

రూపాయలతో నియమించడం జరిగిందని,ఈ కార్మికులతో గ్రామాలలో పని చేయించుకోవడం జరుగుతున్న ఇప్పటివరకు 9 నెలల నుంచి జీతాలు ఇవ్వకుండా కార్మికులకు అర్ధాకులతో జీవనం గడుపుతున్నారని,ఈ సందర్భంగా వారు తెలిపారు. పారిశుద్ధ కార్మికులకు పెండింగ్ లో ఉన్న 9 నెలల వేతనాలను విడుదల చేయకపోతే ప్రభుత్వానికి గుణపాఠం చెప్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. కాబట్టి ప్రభుత్వం తక్షణ స్పందించి వీరి వేతనాల విడుదల చేయాలని లేని పక్షంలో దశలవారీగా ఏఐటీయుసీ ఆధ్వర్యంలో పోరాటాలు చేపడతామని వారు హెచ్చరించారు. అనంతరం మండల సూపరెంట్ అధికారి గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసీ నాయకులు దాదావాలి, భాస్కర్ యాదవ్, రవి,చిన్నన్న,కాజా, రాజీవ్,మల్లికార్జున గౌడ్, ఇస్మాయిల్,రోషన్, మాలిక్,దస్తగిరి,ప్రసన్న కుమార్, రంగస్వామి,థామస్, రజాక్, పాల్గొన్నారు.

విజయవాడ మహా ధర్నాను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - కోడుమూరు : ఈనెల 9వ తేదీన విజయవాడ మహానగరంలో కార్మిక హక్కుల కొరకు నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ మునెప్ప పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో మోటార్ వర్కర్స్ యూనియన్ నాయకులు గడ్డం నాగరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి కృష్ణ,మండల కార్యదర్శి బి రాజు,పట్టణ కార్యదర్శి ఏ రాముడు హాజరయ్యారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కార్మిక కడుపు కొట్టే విధంగా,కొత్త కొత్త చట్టాలను తీసుకొస్తుందన్నారు. ఏఐటీయసీ ఆధ్వర్యంలో త్యాగాలు,ఎన్నో పోరాటాలు చేసి కార్మిక శ్రేయస్సుకై పోరాడి సాధించుకున్న కార్మిక భద్రత చట్టాలను నిర్వీర్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.దేశంలో ఉన్న ప్రభుత్వరంగసంస్థలు,రైల్వేలు,బ్యాంకులు, ఎల్ఐసి వంటివే కాకుండా పెద్దపెద్ద పరిశ్రమలను అదానీ, అంబానీలకు కట్టబెట్టి కేంద్ర ప్రభుత్వం వారికి ఊడిగం చేసి కార్మికుల కడుపు కొడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో వైయస్సార్ ప్రభుత్వం దేశానికి వెన్నెముకైన,విశాఖ ఉక్కు- ఆంధ్రుల హక్కు అయిన పరిశ్రమను ప్రవేట్ పరంచేసే విధంగా పరిపాలన కొనసాగిస్తుంద న్నారు.విశాఖ ఉక్కు పరిశ్రమకై

మన రాష్ట్రంలో ఎందరో అనేక త్యాగాలు చేశారని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వారి త్యాగాలను మర్చిపోయారని విమర్శించారు.ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వరంగ సంస్థలను, కార్మికులకు ఉపయోగపడే పరిశ్రమలను,కార్మిక హక్కులను కాపాడకపోతే, పెద్దఎత్తున ఉద్యమాలు కొనసాగించి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెబుతామని తెలిపారు.ఈ సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకులు మునిస్వామి, దూళ్ళ భాస్కర్, ఆటోవర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఆటో మధు, హమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు బి బజారి,జీప్ డ్రైవర్ వర్కర్స్ యూనియన్ నాయకులు మద్దూరు చిన్న రాముడు వీరితోపాటు సిబెళగల్,గూడూరు, కోడుమూరు సంబంధించిన ఏఐటీయూసీ ప్రజాసంఘాల నాయకులు, ఆటో వర్కర్స్ యూనియన్,హమాలి వర్కర్స్ యూనియన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్రబాబు కాన్వాయ్ పై దాడి అమానుషం

విశాలాంధ్ర ఆస్పరి :టిడిపి అధినేత,మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కాన్వాయ్ పై అన్నమయ్య జిల్లా పుంగనూరు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచరులు దాడి చేయడం అమానుషమని తొగలగల్లు సర్పంచ్ అంజినయ్య, మాజీ డైరెక్టర్ గోవిందు, టిడిపి నాయకులు సతీష్ కుమార్, యాగంటి రాఘవేంద్ర లు మండిపడ్డారు. శనివారం స్థానిక గాంధీ పార్క్ లో టిడిపి నాయకులు గాంధీ విగ్రహం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి, చంద్రబాబుకు ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే వైసిపి గుండాలు పాల్పడుతున్నారని, గతంలో కూడా ఈ తరహా దాడులు జరిగాయన్నారు. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ పూర్తిగా

వైఫల్యం చెందిందని ధ్వజమెత్తారు. అధికార పార్టీ నాయకులు ఓటమి భయంతోనే దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. దాడులకు పాల్పడిన వైసీపీ మూకలను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. తెలుగు యువత నాయకులు ఫోటో వీరేష్, మారేష్, హంపయ్య, అక్బర్, రాజు, ఉదయ్, టిడిపి నాయకులు శంకరయ్య,గిరి, బాలు తదితరులు పాల్గొన్నారు.

బీసీల కులగణ చెయ్యాలి

విశాలాంధ్ర - హొళగుంద : కేంద్ర ప్రభుత్వం వెంటనే బీసీల కులగణన సర్వే చేయాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు గుడిసె శివన్న డిమాండ్ చేశారు. హొళగుంద మండల ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంఘం కార్యవర్గాన్ని ఏర్పాటు చేసి శనివారం ఎల్ఎల్సీ గెస్ట్ హౌస్ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ కులాలు అభివృద్ధి కోసం తమ సంఘం నాయకులు పాటుపడాలని కోరారు విద్య ఉద్యోగం తో పాటు రాజకీయ సామాజిక ఆర్థిక రంగాల్లో ఎదగాలని కోరారు. పశువుల గణాంకాలు సర్వే జరుగుతున్నాయని అలాంటప్పుడు బీసీలకు కుల గణన ఎందుకు చేపట్టడం లేదని అధికారులను ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ మండల బీసీ సంఘం నాయకులు బీసీల ఐక్యత కోసం కృషి చేయాలని సంఘం అభివృద్ధికి తోడ్పడాలని ఆదేశించారు. అందరితో కలిసిమెలిసి సోదర భావంతో ముందుకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. మండల సంఘానికి తమ వంతు మద్దతు సంపూర్ణంగా ఉంటుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఆలూరు

తాలూకా ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం అధ్యక్షుడు రంగస్వామి బీసీ సంఘం నాయకుడు బి.ఎన్ టాకీస్ వెంకటేష్ ఆదినారాయణ మండల బీసీ సంఘం గౌరవాధ్యక్షుడుసింగల్ విండోఅధ్యక్షుడు మల్లికార్జున మండల బీసీ సంఘం నాయకుడు బి.నాగప్ప ప్రధాన కార్యదర్శి వెంకటేష్ ,ఉపాధ్యక్షుడు వెంకటేష్ ,చంద్ర ,కార్యదర్శులు శివన్న ,వెంకోబా ,సహకార దర్శులు రాఘవేంద్ర రమేష్ తో పాటు కార్యవర్గ సభ్యులు బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షుడు మరియు ప్రధాన కార్యదర్శి కి ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు గుడిసె శివన్న ఎంపిక పత్రాన్ని అందజేశారు నూతనంగా ఎన్నికైన సంఘం నాయకులకు పూలమాలలు వేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఎంపిటిసి మల్లికార్జున ఆటోమల్లి పాల్గొన్నారు.

హాస్టలకు శాశ్వత భవనాలు నిర్మించాలి

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు టౌన్ : ఎమ్మిగనూరు పట్టణంలో సాంఘిక సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పి.డి.ఎస్.యు) జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మహేంద్ర బాబు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి ర్యాలీగా వేళ్లి ఎంఆర్ఓ కార్యాలయం ముందు నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మహేంద్ర బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సాంఘిక సంక్షేమ హాస్టళ్ళను మౌలిక వసతులు కల్పించడంలో పూర్తిగా విఫలం చెందారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి హాస్టళ్లకు తక్షణమే సొంత భవనం నిర్మించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. పి.డి.ఎస్.యు జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ నాయుడు,మహేష్, కాశీం, రఘు, తేజ తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో రాజ్యాంగం నడుస్తుందా లేక రాజారెడ్డి రాజ్యమా

విశాలాంధ్ర-కోసిగి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాజ్యాంగం

నడుస్తుందా లేక రాజారెడ్డి రాజ్యం నడుస్తుందో అర్థం కావడం లేదని టిడిపి మండల అధ్యక్షులు జ్ఞానేష్ , జిల్లా వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు పెండ్యాల భరద్వాజ శెట్టి,సీనియర్ వాల్మీకి నాయకులు వక్రాని వెంకటేష్ ,మైనారిటీ రాష్ట్ర నాయకులు ఉమర్ లు అన్నారు.శనివారం స్థానిక బీరప్ప దేవాలయంలో మంత్రాలయం టిడిపి ఇన్చార్జి తిక్కారెడ్డి ,రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డిల ఆదేశాల మేరకు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై జరిగిన దాడిని ఖండించారు. మెన్న పుంగనూరులో ఆటవిక రాజ్యం రాజ్యమేలుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కప్పయ్య, డీలర్ నర్సన్న, గుండేష్,లక్ష్మయ్య,రణ తిక్కన్న, లక్ష్మీకాంత్,గోపాల్,ఐటీడీపీ పరుసాని హనుమంతు,ఎంపీటీసీ రాజు,నరసింహులు,మైనారిటీ నాయకులు టంకం గౌస్, కలందర్ ,నూర్ బాషా,ఖాజా, మహబూబ్, జీలాన్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలలో రాణించాలి

విశాలాంధ్ర - కర్నూల్ లీగల్ : శనివారం పట్టణంలోని సిల్వర్ జూబ్లీ కళాశాల క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన జూనియర్స్ షూటింగ్ బాల్ జట్టు ఎంపికలు కు ముఖ్య అతిథిగా జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీ పద్మావతి గారు హాజరై అభినందించారు. అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఈనెల 12,13 తేదీలలో నెల్లూరు పట్టణంలో నిర్వహించే రాష్ట్రస్థాయి అంతర్ జిల్లాల జూనియర్స్ షూటింగ్ బాల్ పోటీలలో పాల్గొనే కర్నూలు జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు రాణించాలని జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీ పద్మావతి తెలిపారు. క్రీడాకారులు నిత్యం క్రీడలు సాధన చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని క్రీడాకారులు క్రమశిక్షణతో తనకు నచ్చిన క్రీడలో నైపుణ్యం సంపాదించాలని తెలిపారు సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయుడు చిట్టిబాబు మాట్లాడుతూ వివాదాలతో సంబంధం లేకుండా క్రీడలను అభివృద్ధి చేయాలని క్రీడాకారుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పరుశ రాముడు తో పాటు క్రీడా వ్యాయామ ఉపాధ్యాయులు సుభాన్ భాష,ప్రభాకర్,కిరణ్ కుమార్, నాగరాజు, నాగ శ్రీనివాసులు, రమ్య, చిట్టి బాయ్, నాగేశ్వరి, ఫరీదా బేగం, ఏసేపు, మల్లికార్జున, మద్దయ్య, స్వాములు,జె.వి. రమణమూర్తి, జగన్మోహన్ విజయ్, భాస్కర్ తదితర క్రీడాకారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గ్రామాలలో శాంతిని నెలకొల్పాం

విశాలాంధ్ర-దేవనకొండ :ఆలూరు నియోజకవర్గంలో ఫ్యాక్షన్ గ్రామాలలో శాంతిని నెలకొల్పిన్నట్లు కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. శనివారం మండల పరిధిలోని నేలతలమర్రి గ్రామంలో గడపగ డపకు మన ప్రభుత్వం కార్యక్రమాని నిర్వహించారు.ప్రజలకిచ్చిన హామీలను తొంబై శాతం పూర్తిచేసిన ఘనత సిఎం జగన్మోహ న్రెడ్డి దన్నారు.సంక్షేమ పథకాలతో ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.బైరవానికుంట గ్రామానికి రోడ్డు సౌకర్యం సరిగ లేదని ఆగ్రామానికి చెందిన ప్రజలు మంత్రి దృష్టికి తీసుకోచ్చారు.పెండింగ్ హంద్రీనీవా పనులను త్వరలోనే ప్రారంబించనున్నట్లు మంత్రి తెలిపారు.స్థానిక టీడీపి నేత మాజీ మండలఉపాధ్యాక్షులు కుమారస్వామి గౌడ్ను మంత్రి పరామర్శించడం జరిగింది. మంత్రి సోదరులు నారాయణస్వామి,శ్రీనివాసులు ,జెడ్పీటీసి రామకృష్ణ ,కన్వీనర్ కప్పట్రాళ్ళ.మల్లికార్జున ,కో కన్వీనర్ కబీర్,సిద్దం.రాజారెడ్డి,లుముంబా,ప్రభాకర్రెడ్డి ,నిజాలురెడ్డి,పాలకుర్తి ప్రతాప్,చంద్రన్న, ఆనంద్,సహాదేవ,రసూల్,ఎమ్పీడిఓ గౌరిదేవి,ఎఓ సురేష్బాబు,ఎపిఎం రమేష్,తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి

విశాలాంధ్ర - పత్తికొండ : పట్టణంలోని ఆదర్శ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ సి.జి.రాజశేఖర్ డిమాండ్ చేశారు. శనివారం జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదర్శ పాఠశాలలో దాదాపుగా 700 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని, అయితే పాఠశాలలో ప్రధానమైన సబ్జెక్టులకు మ్యాథమెటిక్స్,బోటనీ,జువాలజీ సబ్జెక్టులతోపాటు, ఖాళీగా ఉన్న నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల కొరత కారణంగా విద్యార్థుల చదువులకు ఆటంకం ఏర్పడిందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో జనసేన నాయకులు ఇస్మాయిల్,వీరేష్,నాగ,రవికుమార్,భూమేష్ పాల్గొన్నారు.

మణిపూర్ దోషులను కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర- పత్తికొండ: మణిపూర్ దోషులను కఠినంగా శిక్షించి, బహిరంగంగా ఉరితీయాలని ఐ సిసిసి రాష్ట్ర అధ్యక్షులు కోట మలిగే ఆనంద్ ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణిపూర్ లో గిరిజన తెగకు చెందిన ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించి సామూహిక అత్యాచారం చేసి చంపడాన్ని తీవ్రంగా ఖండించారు. మణిపూర్ లో శాంతి నెలకొల్పాలని, క్రైస్తవులకు రక్షణ కల్పించాలని కోరుతూ నేడు పట్టణంలోని మార్కెట్ యార్డ్ నుండి అంబేద్కర్ సర్కిల్ కూడలి వరకు శాంతి ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని, ఈ ర్యాలీలో క్రైస్తవ సోదరులు, ప్రజా సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.